క్లుప్తంగా

పాఠశాలల తనిఖీ



నిడమానూరు పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న ఎంఈవోలు

నాగులుప్పలపాడు: మిడ్ డే మీల్స్‌లో ఎటువంటి అవకతవకలు ఉండకూడని మండల విద్యా శాఖాధికారులు రవి. రమణయ్య తెలిపారు. మంగళవారం నిడమానూరు ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. అనంతరం నాడు–నేడు ద్వారా ఆయా పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు ఉపాధ్యాయుల పనితీరు, విద్యాభివృద్ధిపై చర్చించారు.

మండల సర్వసభ్య సమావేశం రేపు

మద్దిపాడు: మండల సర్వ సభ్య సమావేశానికి మండల స్థాయి అధికారులంతా తప్పని సరిగా హాజరు కావాలని ఎంపీపీ వాకా అరుణ కోటి రెడ్డి ఆదేశించారు. గురువారం ఉదయం 10.30 నిమిషాలకు సమావేశం జరుగుతుందని అందువలన బుధవారం సాయంత్రానికి అధికారులు తమ శాఖల నివేదికలను కార్యాలయంలో అందిచాలని తెలిపారు. ఎంపీటీసీ సభ్యులు జెడ్పీటీసీ, సొసైటీల అధ్యక్షులు, సర్పంచ్‌లు తప్పని సరిగా హాజరు కావాలని కోరారు.

మార్కెట్‌కు అనుగుణంగా పొగాకు అమ్ముకోవాలి



పొగాకు వేలాన్ని పరిశీలిస్తున్న ఆర్ఎం లక్ష్మణరావు

కందుకూరు: మార్కెట్‌కు అనుగుణంగా రైతులు తమ పొగాకు బేళ్లు అమ్ముకోవాలని పొగాకు బోర్డు రీజనల్ మేనేజర్ ఎం లక్ష్మణరావు అన్నారు. కందుకూరులోని ఒకటి, రెండవ పొగాకు వేలం కేంద్రాలను మంగళవారం ఆయన సందర్శించారు. వేలం జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పొగాకు బేళ్లు తెచ్చేటప్పుడు తేమ, సాఫ్ట్ లేకుండా జాగ్రత్త పడాలన్నారు. అలాగే వచ్చే పంట సీజన్‌కు విధిగా పచ్చిరొట్ట ఎరువులను సాగు చేయాలని, దీని వల్ల పొలాలు సారవంతమై నాణ్యమైన పొగాకు పండించవచ్చునని తెలిపారు. ప్రస్తుత మార్కెట్‌ను చూసి వచ్చే సీజన్‌కు పొలం, బ్యారన్ కౌలు రేట్లను విపరీతంగా పెంచుకోవద్దని విజ్ఞప్తి చేశారు. పొగాకు నియంత్రణ కచ్చితంగా పాటించాలని సూచించారు. వేలం నిర్వహణాధికారులు సిద్ధరాజు, చైన్‌రామ్ మీనా, జె.తులసి తదితరులు పాల్గొన్నారు.

రెండో కేంద్రంలో ముగిసిన వేలం

కందుకూరు: ఈ ఏడాది పొగాకు వేలం క్రమంగా చివరి దశకు చేరుకుంటుంది. సోమవారంతో కందుకూరు–2వ వేలం కేంద్రంలో అధికారిక అమ్మకాలు పూర్తయినట్లు అధికారులు తెలిపారు. అయితే ఒకటవ వేలం కేంద్రంలో మాత్రం ఇంకా వేలం ప్రక్రియ కొనసాగుతూ ఉంది. వేలంలో సోమవారం 875 బేళ్లను వేలానికి ఉంచగా 751 బేళ్లు అమ్ముడుపోయాయి. కేజీ పొగాకు అత్యధిక ధర రూ.245 లభించగా అత్యల్ప ధర రూ.160 వచ్చింది.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

కందుకూరు: చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినా, సంఘ వ్యతిరేక చర్యలు చేపట్టినా కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ రామచంద్ర హెచ్చరించారు. పట్టణంలోని బండపాలెంలో మంగళవారం ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధానంగా గంజాయి అక్రమ రవాణా చేసినా, వినియోగించినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం గంజాయి విక్రయాల పట్ల కఠినంగా వ్యవహరిస్తుందని హెచ్చరించారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని, మహిళలపై జరిగే నేరాలపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మహిళలను వేధించినా, విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా అటువంటి సంఘటలను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలని, కొత్త వ్యక్తులు, అనుమానిత వ్యక్తులు ఎవరైనా సంచరిస్తున్నట్లు అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సీఐ వెంకట్రావ్, ఎస్సై హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పంట మార్పిడితో అధిక దిగుబడి

హనుమంతునిపాడు: పంట మార్పిడితో రైతులు ఆశించిన దిగుబడులు సాధించవచ్చని జిల్లా వనరుల కేంద్రం వి. శేషమ్మ, వ్యవసాయాధి కారి శైలజ అన్నారు. మంగళవారం దొడ్డిచింతల, కూటాగుండ్ల రైతు భరోసా కేంద్రాల్లో రైతు ఉత్పత్తిదారుల సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ముందుగా సంఘాల రైతుల నుంచి ఏఏ పంటలు సాగు చేస్తారు, ఎకరాకి ఎంత దిగుబడి వస్తుంది. ఏ రకం విత్తనాలు, ఎరువులు వాడకం గురించి అడిగి తెలుసుకున్నారు. ముందుగా రైతులు సాగు సమంలో, విత్తన విత్తు సమయంలో, పంట దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సలహాలు సూచనలిచ్చారు. ఒకే పంట సాగు చేయడం వల్ల భూసారం తగ్గి దిగుబడులపై ప్రభావం చూపిస్తుందన్నారు. విత్తనశుద్ధి, భూసార పరీక్షలు, ఎరువుల వాడకం గురించి రైతులకు వివరించారు. రైతుల ఉత్పత్తి దారుల సంఘాల రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఏట గోపీకృష్ణ, వీఏఏలు కాశయ్య, కొండలు, నవ్య, రైతులు పాల్గొన్నారు.

అల్లూరి పోరాటం స్ఫూర్తిదాయకం

ఒంగోలు టౌన్: ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, తెల్లముష్కరులను తరిమి కొట్టిన విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిని రగిలిస్తూనే ఉంటుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత రావూరి బుజ్జి అన్నారు. నగరంలోని గుంటూరు రోడ్డులో ఏవన్ ఫంక్షన్ హాల్ ఎదురుగా త్వరలో ఏర్పాటు చేయనున్న అల్లూరి విగ్రహం స్థలం వద్ద మంగళవారం అల్లూరి సీతారామరాజు 125వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి పోరాటాలను, మన్యంలో జరిగిన పోరాట ఘట్టాలను బుజ్జి వివరించారు. అల్లూరి సీతారామరాజు విగ్రహ కమిటీ అధ్యక్షులు వి.వాసు, మోహనరావు, ఇందుర్తి డుంబు, దాసరి పిచ్చయ్య, సి.హెచ్ నాగరాజు, షాజహాన్, షణ్ముఖ, భవాని, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అసమాన ధైర్య సహసాలతో బ్రిటిష్ పాలకులకు ఎదురొడ్డి పోరాడిన అల్లూరి సీతారామరాజు తన ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా అర్పించారని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ బి.బాబురావు అన్నారు. మంగళవారం ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలోని స్టెప్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలేసి నివాళి అర్పించారు. జిల్లా ఉపాధి కల్పనాధికారి టి.భరద్వాజ, స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి ఆర్.లోకనాథం, నెహ్రూ యువ కేంద్రం యూత్ కో ఆర్డినేటర్ కమాల్ సాహెబ్, జిలా పర్యాటక శాఖ అధికారి బెన్‌హర్ తదితరులు పాల్గొన్నారు.



అల్లూరి సీతారామరాజు జయంతి కార్యక్రమం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

అల్లూరి దేశ భక్తి స్ఫూర్తిదాయకం

కొత్తపట్నం: అల్లూరి సీతారామరాజు ధైర్య సాహసాలు, దేశభక్తి విద్యార్థులకు ఆదర్శనీయమని బొమ్మిశెట్టి సీతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం పాలేటి సుబ్బారావు కొనియాడారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణిత ఉపాధ్యాయుడు సీహెచ్ కోటేశ్వర రావు గీసిన అల్లూరి సీతారామరాజు చిత్రపటాన్ని పాఠశాలకు బహూకరించారు. హెచ్ఎం మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు దేశ భక్తి, ఆయన చేసిన సాహసాలు గురించి వివరించారు. సైన్స్ ఉపాధ్యాయుడు పత్రే వెంకట్రావు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ధైర్య సాహసాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు నాగమల్లేశ్వరరావు, కృష్ణయ్య, శేషారావు, హరిబాబు, దేవసాహయం, రాజ్యలక్ష్మి, షకీలా, పీడీ సాయికిషోర్ పాల్గొన్నారు.

తెల్లదొరల పాలిట సింహస్వప్నం అల్లూరి

నాగులుప్పలపాడు: స్వాతంత్ర్యోద్యమంలో తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి బ్రిటిష్ సైన్యాన్ని గడగడలాడించిన వ్యక్తి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని సామాజిక సేవా కార్యకర్త తెలగతోటి శామ్యూల్ అన్నారు. అల్లూరి సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా ఉప్పుగుండూరు గరికపాటి రాజారావు ఓపెన్ థియేటర్‌లో గ్రామస్తులు ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. గుమ్మడి బాబురావు, కళ్ళగుంట శ్రీనివాసరావు ఉన్నారు.

మహోజ్వల శక్తి అల్లూరి

● జిల్లా జైలు సూపరింటెండెంట్ వరుణా రెడ్డి

ఒంగోలు టౌన్: భారత స్వాతంత్ర్యోద్యమంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు చేసిన పోరాటం మహోజ్వల ఘట్టంగా నిలిచిందని జిల్లా జైలు సూపరింటెండెంట్ పి.వరుణా రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా జైలులో అల్లూరి సీతారామరాజు 125వ జయంతి నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసినివాళి అర్పించారు. గిరిజనుల హక్కులను, మాన ప్రాణాలను కాపాడిన అల్లూరి.. దేశం నుంచి బ్రిటిష్ ముష్కరులను తరిమేసేందుకు అవిశ్రాంత పోరాటం చేశారని కొనియాడారు. జైలు మెడికల్ ఆఫీసర్ కేఎస్వీఎస్ ధర్మ తేజ, జైలర్ వి. రమేష్, డిప్యూటీ జైలర్లు కె. యలమందయ్య, ఎన్. మల్లికార్జున రెడ్డి, చీఫ్ హెడ్ వార్డర్ బి. శ్రీనివాసులు పాల్గొన్నారు.



ఒంగోలు: అల్లూరి విగ్రహ స్థలం వద్ద నివాళి అర్పించిన కమిటీ నాయకులు



అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



జిల్లా జైలులో నివాళులర్పిస్తున్న పోలీసు అధికారులు

సజ్జలను కలిసిన ఎమ్మెల్యే టీజేఆర్



సజ్జల రామకృష్ణారెడ్డితో ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

చీమకుర్తి: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని మంగళవారం తాడేపల్లిలో సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం తన నియోజకవర్గంలో జూలై నెలలో ముగియనుండగా ప్రత్యేక అతిథిగా హాజరు కావాలని సజ్జల రామకృష్ణారెడ్డిని ఆహ్వానించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు సంతనూతలపాడు నియోజకవర్గంలోని మండల కన్వీనర్‌లు, ఏఎంసీ చైర్మన్, ఎంపీపీ, జెడ్పీటీసీ సభ్యులు, పార్టీ ప్రముఖ నాయకులు ఇనగంటి పిచ్చిరెడ్డి, మారెళ్ళ బంగారుబాబు, వేమా శ్రీనివాసరావు, దుంపా చెంచిరెడ్డి, వాకా అరుణ కోటిరెడ్డి, క్రిష్ణిపాటి శేఖరరెడ్డి, సర్పంచ్‌లు, తదితరులున్నారు.

సంక్షేమ పథకాల అమల్లో సచివాలయాలే కీలకం

నాగులుప్పలపాడు: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమల్లో గ్రామ సచివాలయాలే కీలకం అని, సెక్రటరీలు నిబద్ధతతో పని చేయాలని ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. నూతనంగా విచ్చేసిన సెక్రటరీలు ఎంపీపీ దంపతులను, ఎంపీడీవో జయమణిని సన్మానించారు.



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న ఎంపీపీ అంజమ్మ కృష్ణారెడ్డి

ఉపాధి పనులపై సమీక్ష

గ్రామ పంచాయతీలో జరుగుతున్న పనులపై ఉపాధి హామీ పథకం సిబ్బందితో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. కూలీల మస్టర్, వేతనాల చెల్లింపు వంటి అంశాలలో జాప్యం ఉండరాదన్నారు. ఈవోపీఆర్డీ ఏవీ కుమారి, ఏపీవో రవి, సిబ్బంది పాల్గొన్నారు.

రాగి పంటలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

ముండ్లమూరు(తాళ్లూరు): రైతులు చిరుధాన్యాల సాగులో భాగంగా రాగి పంట సాగు చేసేటప్పుడు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయాధికారి బి. ప్రసాదరావు తెలిపారు. తురకపాలెం రైతుభరోసా కేంద్రంలో రైతులకు చిరుధాన్యాలను మంగళవారం పంపిణీ చేశారు. రాగి సాగులో తీసుకోవాల్సిన మెళకువలను సూచించారు. మారుతి, భారతి, శ్రీచైతన్య రకాలు వెద జల్లే పద్ధతిలో ఎకరాకు నాలుగు కిలోలు సరిపోతాయన్నారు. కార్యక్రమంలో వీఏఏ నవీన్‌ఖ, రైతులు పాల్గొన్నారు.



రైతులకు చిరుధాన్యాలను పంపిణీ చేస్తున్న ఏఓ ప్రసాదరావు

జీవామృతంతో భూసారం పెంపు

ముండ్లమూరు: రైతులు దుక్కిలో ఘన జీవామృతం వేయడం వలన భూసారం పెరుగుతుందని ప్రకృతి వ్యవసాయ అధికారి వెంకటరమణ తెలిపారు. పూరిమెట్ల రైతుభరోసా కేంద్రం పరిధిలో మంగళవారం రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఘన, ద్రవ జీవామృతం తయారీ విధానం, కావాల్సిన వస్తువులు గురించి వివరించారు. రైతు నల్లబోతు కృష్ణమూర్తి పొలంలో 200 కేజీల ఘన జీవామృతం తయారు చేసి చూపించారు. ప్రతి రైతు గ్రామంలో దొరికే ముడి సరుకులుతో సొంతంగా తయారు చేసుకొని పొలాన్ని సారవంతం చేసుకోవాలన్నారు. రసాయనాలు అధికంగా వాడటం వలన భూమి సారవంతం కోల్పోయి దిగుబడి తగ్గుతుందన్నారు. సిబ్బంది ప్రభాకరరావు, వెంకటేశ్వరరెడ్డి, నాగబ్రహ్మారెడ్డి, మహాలక్ష్మీ, కళ్యాణి, రైతులు పాల్గొన్నారు.



జీవామృతం తయారీపై అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ సిబ్బంది

జగనన్న సురక్ష పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న మేయర్ గంగాడ సుజాత



కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు

● నగర మేయర్ గంగాడ సుజాత
● కౌన్సిల్ సమావేశంలో అజెండాలోని అన్ని అంశాలకు ఆమోదం

ఒంగోలు సబర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విప్లవాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత అన్నారు. ఈ మేరకు స్థానిక నగర పాలక పాలక మండలి సాధారణ సమావేశం మంగళవారం కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహించారు. నగర అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు ప్రజలకు కావాల్సిన 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా అందించేందుకు జగనన్న సురక్ష పథకం చేపట్టినట్లు చెప్పారు. వాలంటీర్లను, వార్డు సచివాలయ సిబ్బందిని ఇంటింటికి వెళ్లి ప్రజల అవసరాలపై సర్వే చేయటం, అనంతరం సచివాలయాల వారీగా క్యాంపులు నిర్వహించి ప్రభుత్వం తరఫున సేవలు అందించాలన్నారు. అందుకు కార్పొరేటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బందితో పాటు కార్పొరేటర్లు వెళితే ప్రజలకు సేవలు చేయటంలో మన పాత్ర కూడా ఉంటుందని గుర్తు చేశారు. సమావేశంలో మొత్తం 15 అంశాలను అజెండాలో చేర్చారు. అన్ని అంశాలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఒకటి, రెండు అంశాలను ప్రతిపక్ష టీడీపీ నాయకులు వ్యతిరేకించినా పూర్తి స్థాయి మెజారిటీ వైఎస్సార్‌సీపీ పాలక మండలికి ఉండటంతో అన్ని అంశాలు ఏకగ్రీవంగా ఆమోదం పొందాయి. సభ్యులు నగరంలోని కొన్ని సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే చేయదగిన సమస్యలను గుర్తించి పరిష్కరించాలని మేయర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిప్యూటీ మేయర్లు వెలనాటి మాధవరావు, వేమూరి సూర్యనారాయణ, కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, ఏసీపీ కేవీ వెంకటేశ్వర్లు, ఎంఈ కే.మాల్యాద్రి, ఆర్‌ఓటీ.మధుసూదన రావు, శానిటరీ సూపర్‌వైజర్ ఎన్.పిచ్చయ్యతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

వంగవీటి రంగాకు ఘన నివాళి



రంగా జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు



చీమకుర్తిలో వంగవీటి రంగాకు నివాళులర్పిస్తున్న కాపు సంఘం నాయకులు

ఒంగోలు టౌన్: ప్రాణాలకు ప్రమాదం ఉందని తెలిసి కూడా ఏమాత్రం వెరవకుండా నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలంటూ నిరాహార దీక్ష చేసిన అసమాన ధైర్యశాలి వంగవీటి రంగా అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొర్రపాటి శ్రీనివాసరావు అన్నారు. వంగవీటి మోహనరంగా 76వ జయంతి వేడుకలను రాంనగర్‌లోని రంగా విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ పేదల కోసం ప్రాణ త్యాగం చేసిన రంగా ధన్యజీవి అని కొనియాడారు. నిరాహార దీక్షలో ఉన్న మహోన్నత నాయకుడిని నిరాయుధుడిని చేసి కొందరు దుర్మార్గులు ఆయన ప్రాణాలను పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రంగా అడుగుజాడల్లో నడుద్దాం...ఆయన ఆశయ సాధన కోసం పాటుపడదాం అంటూ పిలుపునిచ్చారు. ప్రజల కోసం ప్రాణాలర్పించిన గొప్ప నాయకుడు రంగా తమ కాపు జాతిలో పుట్టడం ఎంతో గర్వకారణమని కాపు సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సంజీవ కుమార్ అన్నారు. రంగా కాపులకు మాత్రమే సొంతం కాదని, ఆయన అందరివాడని తోటకూర వెంకటరావు చెప్పారు. రంగా ఆదర్శాలను కొనసాగించాలని ప్రముఖ రచయిత బట్టరుశెట్టి పద్మారావు కోరారు. కార్యక్రమంలో నారపుశెట్టి రామ్మోహన్, కేవీ కృష్ణారావు, తోటపల్లి సోమశేఖర్, ఉంగరాల మురళి, పాలెం సురేష్, బి.చెన్నయ్య, ఎల్.సుబ్బారావు, పి.వాసు, జాలబాబు, ఆకుల సుబ్బారావు, చెన్నంశెట్టి శివ, తాళ్లూరి శ్రీనివాస్, వీరరాఘవులు, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.



రంగాకు నివాళి అర్పిస్తున్న రావూరి బుజ్జి

బలహీన వర్గాల ఆశాజ్యోతి రంగా...

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి రంగా ఆదర్శాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రావూరి బుజ్జి పిలుపునిచ్చారు. నగరంలోని రాంనగర్‌లో రంగా విగ్రహం వద్ద వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగా విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇందుర్తి డుంబూ, దాసరి పిచ్చయ్య, సీహెచ్.నాగరాజు, వి.వాసు, మాధవ, పసుపులేటి సాయి, భవాని, హరి, శ్రీను, సుబ్బు, షాజహాన్, సూరి, వేణు, మోహన్‌రావు, రెహమాన్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి: కాపుల ఆరాధ్య దైవం వంగవీటి రంగా జయంతి సందర్భంగా మంగళవారం చీమకుర్తిలో ఆయన విగ్రహానికి కాపు సంఘం నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. చీమకుర్తి పోలీస్ స్టేషన్ సమీపంలోని వంగవీటి రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాలులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కౌన్సిలర్లు బీమన వెంకట్రావు, పత్తి కోటేశ్వరరావు, కాపు సంఘం నాయకులు బీమన రమేష్, పాలడుగు సుబ్బారావు, మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, సూది శ్రీనివాసరావు, ముత్యాల ప్రసాద్, రామన వెంకటేశ్వరరావు, స్థానికులు పాల్గొన్నారు.

డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఇమ్రాన్

మార్కాపురం: మార్కాపురం పట్టణ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మీర్జా ఇమ్రాన్ అలీబేగ్, కార్యదర్శిగా గుంటక భాస్కర్‌రెడ్డి ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహంలో డీలర్ల సంఘ ఎన్నిక నిర్వహించారు. సంఘ ఉపాధ్యక్షుడిగా దొడ్డ బుజ్జి, కోశాధికారిగా గోపు సుబ్బులు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు, డీలర్లు కలిసి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డిని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో సన్మానించారు. కార్యక్రమంలో పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

కారు ఢీకొని వీఏఏకు గాయాలు

లింగసముద్రం: మండలంలోని మొగిలిచెర్ల గ్రామ సచివాలయంలో వ్యవసాయ సహాయకురాలిగా పనిచేస్తున్న తుమ్మల దీప విధులు ముగించుకుని లింగసముద్రం బైకుపై వెళుతుండగా ఆర్ ఆర్‌పాలెం వద్ద గుర్తు తెలియని కారు ఢీకొనడంతో గాయాలయ్యాయి. ఈ సంఘటన మంగళవారం సాయంత్రం జరిగింది. వెనుకే వస్తున్న కొందరు గుర్తించి 108 కి సమాచారం అందించారు. గాయాలైన దీపని 108లో కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమంగా పొగాకు విక్రయిస్తే లైసెన్స్ రద్దు

టంగుటూరు: అక్రమంగా పొగాకు విక్రయించినా, కొనుగోలు చేసినా లైసెన్సులు రద్దు చేస్తామని రైతులు, వ్యాపారులను వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు హెచ్చరించారు. మంగళవారం స్థానిక పొగాకు వేలం కేంద్రంలో రైతులు, వ్యాపారులతో ఆయన మాట్లాడారు. పొగాకు రైతులు పంట మార్పిడి పద్ధతిని పాటించాలని, పచ్చిరొట్ట విత్తనాలైన జనుము, జీలుగ, మినుము సాగు చేసి పొలంలో కలియదున్నితే అధిక దిగుబడి పొందవచ్చని పేర్కొన్నారు.

నగదుతో వాటర్ వెహికల్ బాయ్ పరారీ?

కనిగిరి రూరల్: పట్టణంలోని ఓ వాటర్ కంపెనీ సేల్ డిస్ట్రిబ్యూటర్ పాయింట్ వెహికల్ బాయ్‌గా పనిచేస్తున్న యువకుడు ఖాతాదారులిచ్చిన నగదును యజమానికి చెల్లించకుండా తీసుకుని పరారైనట్లు తెలిసింది. అందిన సమాచారం మేరకు.. పట్టణంలోని కొత్తూరు వద్ద ఉన్న వాటర్ డిస్ట్రిబ్యూటర్ పాయింట్‌లో స్థానిక ఎన్జీఓ కాలనీకి చెందిన యువకుడు వాహన డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అతను గతకాలంగా వాటర్ బాటిల్ తీసునే ఖాతాదారుల నుంచి నగదును తీసుకుని యజమానికి చెల్లించకుండా పరారైనట్లు తెలిసింది. పరారైన యువకుడు కనిగిరి, పొదిలి పట్టణాలకు చెందిన ఖాతాదారుల నుంచి సుమారు రూ.10 లక్షల నగదును తీసుకెళ్లినట్లు సమాచారం. ఈ మేరకు వాటర్ డిస్ట్రిబ్యూటర్ పాయింట్ యజమాని, మరో ఇద్దరు ఖాతాదారులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. దీనిపై ఎస్సై దాసరి ప్రసాద్‌ను వివరణ కోరగా. ఎటువంటి ఫిర్యాదు రాలేదని, ఫిర్యాదు వస్తే విచారించి చర్యలు తీసుకుంటామన్నారు.

మిరప నారులో మెళకువలు పాటించాలి



మాట్లాడుతున్న ఎఫర్ట్ సంస్థ ఈడీ జేవీ మోహన్‌రావు

పెద్దారవీడు: మిరప నారు పెంచడంలో మెళకువలు తప్పనిసరిగా పాటించాలని ఎఫర్ట్ సంస్థ ఈడీ జేవీ మోహన్‌రావు అన్నారు. మండలంలో తోకపల్లిలో రిలయన్స్ ఫౌండేషన్, ఎఫర్ట్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు మిరప నారుపై మంగళవారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ మిరప నారు, పంటలో ముందస్తుగా తీసుకోవాల్సిన జగ్రాత్తలు వివరించారు. రిసోర్స్ పర్సన్ లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ కషాయాలను ఎలా తయారు చేయాలో చేసి చూపించి వాటి ఉపయోగాల గురించి వివరించారు. డీపీఎం బాబూరావు, రిలయన్స్, ఎఫర్ట్ సభ్యులు సర్వేశ్వర రెడ్డి, జిగిషా, శివ, రైతులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

ఇంకొల్లు (చినగంజాం): అక్రమంగా మద్యం కలిగి ఉన్న ఓ వ్యక్తిని పోలీసులు ఇంకొల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో అదుపులోనికి తీసుకున్నారు. ఎస్ఐ ఎస్‌కే నాయబ్ రసూల్ వివరాల మేరకు.. ఇడుపులుపాడు వైఎస్సార్ బొమ్మవద్దకు వెళ్లేసరికి కొరివి లాజరు అనే వ్యక్తి కవర్లతో వస్తూ పోలీసులను చూసి పారిపోతుండగా పట్టుకొని ఎనిమిది బాటిళ్ల స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు.